# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 30 | ఏప్రిల్, 2026 | పేజీలు : 05


## పదవ తరగతి ఫలితాల్లో
# సిద్దిపేట జిల్లా 13వ స్థానం

**✻ 97.85 ఉత్తీర్ణత**

**ప్రజాపక్షం/సిద్దిపేట :** పదవతరగతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో 97.85 ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర వ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచారు. జిల్లాలో 15235 విద్యార్థులకు 14995 విద్యార్థులు ఉత్తీర్ణత 99.85 శాతం సాధించారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 7752 బాలురు,. 7573 బాలికలు పరీక్షలకు హాజరుకాగ, 7540 బాలురు, 7455 బాలికలు ఉత్తీర్ణత సాధించారు.బాలుర కంటే బాలికలు ఎక్కువ మంది ఉత్తీర్ణత సాధించారు. 97.23 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించగా 98.44 బాలికలు ఉత్తీర్ణత సాధించారు.ఈసందర్భంగా డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి జిల్లాలో గత ఏడాది కంటే ఉత్తమ ఫలితాలు సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సిద్దిపేట పట్టణంలోని స్ప్రింగ్ డాలర్స్ గ్రామర్స్ స్కూల్‌లో 595 అత్యధిక మార్కులు సాధించటం విశేషం.

### జగదేవ్‌పూర్‌లో...
### 93.35 శాతం ఉత్తీర్ణత

**జగదేవ్‌పూర్:** మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 94.36 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాధించారు. స్థానిక మోడల్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించారు. అలాగే గొల్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు.

## ధాన్యం కొనుగోళ్లలో
# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట :** రాష్ట్ర వ్యాప్తంగా వడ్ల కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నారాయణరావు పేట మండల కేంద్రంలోని వడ్ల కొనుగోల కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు బుధవారం సాయంత్రం సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత 15 రోజులైన ధాన్యం కొనుగోలు చేయటం లేదని రైతులు మాజీ మంత్రి హరీష్‌రావుకు వివరించారు. ధాన్యం కొనుగోళ్లపై సిఎం రేవంత్‌రెడ్డికి, సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి సరైన అవగాహన లేదన్నారు. ఏ జిల్లాలో ఏ ఒక్క మంత్రి కొనుగోలు కేంద్రాలు, రైతుల కల్లాల వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు.44, 45 డిగ్రీల ఎండలో 15 రోజులుగా పడిగాపులు కాస్తున్న ప్రభుత్వానికి కనికరం లేదన్నారు. రైతుబంధు కేవలం రెండేకాలకు ఇచ్చి మిగతాది ఎగ్గొట్టారన్నారు. కరెంట్ సరిగ్గా రావటం లేదని, పంటల బీమా లేదని, ఆరుగాలం కష్టపడి పండిస్తే వడ్లు కొనే దిక్కులేదన్నారు.రేవంత్‌రెడ్డి తాను రైతుబిడ్డనని దేవుని ఒట్టు వేసి రుణమాఫీ చేయకుండ ప్రజల్ని మోసం చేశారన్నారు. నువ్వు రైతుబిడ్డవికాదని.దొండ రైతు ద్రోహివి అని రైతుల ఉసురు పోసుకుంటున్నావని విమర్శించారు. ఈ యాసంగిలో 90 లక్షల మెట్రిక్ టన్ను వడ్లు పండుతుంటే ఇప్పటివరకు ఆరేడులక్షల టన్నులు కొనుగోలు చేశారని, 10శాతం వడ్లు సైతం కొనుగోలు చేయలేదన్నారు. వాతావరణం దెబ్బకు రైతులు ఆగమాగం అవుతున్నారన్నారు. రెండు సార్లు ధాన్యం ఆరబెట్టి జల్లెడ పట్టిన అధికారలు రిజెక్ట్ చేస్తున్నారన్నారు. ఒక్కో సెంటర్‌కు ఐదారు జాలీలు కావలని, కాని ఇచ్చింది ఒక్కటే అది కూడ సరిగ్గా పనిచేయటం లేదని తాలు ఉండోద్దని రైతులు వేధిస్తున్నారన్నారు.

# వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఫలితాలు

హెచ్‌ఎం సాంబయ్య



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 ఫలితాలు రావడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తి విద్యార్థులు సాధించిన అద్భుత విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ సంవత్సరం జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల నుండి 150 మంది విద్యార్థులు హాజరై, 150 మంది ఉత్తీర్ణులు కావడం ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు. వంద శాతం ఫలితాన్ని సాధించడం పాఠశాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది అని ఈ విజయం విద్యార్థుల కంష్టతో పాటు, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి సాధించిన గొప్ప ఫలితం ఆయన అన్నారు. వెల్దుర్తి మండలంలోనే మండల స్థాయి లో 560 మార్కులతో గోటిము కలా అక్షయ మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో 556 మార్కులతో శెట్టి మేఘన రెండవ స్థానంలో, 553 మార్కులతో రాగుల లిప్సిక మూడో స్థానంలో రావడం అలాగే 42 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించడం పాఠశాలకే ఎంతో గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆనందం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులు తమ అనుభవాన్ని ఉపయోగించి విద్యార్థులకు సరైన దిశలో మార్గనిర్దేశం చేయడం, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించడం వల్లే ఈ విజయ గాథ సాధ్యమైంది అని ఆయన అన్నారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు అవసరమైన సహకారం అందించి ఈ విజయానికి తోడ్పడ్డారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి విద్యార్థుల అభివృద్ధి కోసం చేసిన కృషి ఫలితమే ఈ 100 ఫలితం అని ఇది కేవలం ఫలితం మాత్రమే కాదు, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు బాటలు వేసే గొప్ప ఆరంభం ఆయన అన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/హత్నూర :** మండల పరిధిలోని గోవిందరాజ్ పల్లి గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బండమీది రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ రైతుఉ తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంటను (ధాన్యాన్ని) ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసవద్దని ఆయన రైతులకు సూచించారు. అనంతరం ఐకెపి ఏపిఎం రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిసి కిష్టయ్య విఓఏ పోచమ్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు రేణుక గ్రామ పంచాయతీ కార్యదర్శి లవ్వయ్య గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత నివ్వాలి

టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి




**ప్రజాపక్షం/కొండాపూర్ :** మండల పరిధిలోని హరిదాస్ పూర్ గ్రామంలో రైతు ముంగిట్లో కార్యక్రమంలో బాగాంగా శాస్త్రవేత్తలు పిజెటిఎస్ యు , వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్దతులు ,భూసార పరీక్ష ప్రాముఖ్యత పంటల వల్ల కలిగే ప్రయోజనాలు ,ఎరువుల యాజమన్యాం సాగునీటి నిర్వహణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మనుషుల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు.

అధికంగా ఎరువులు ,పురుగుమందులు , వాడటం వల్ల ఆహారం విషపూరితం అవుతుందని ,అందువల్ల రైతులు సమతుల్య ఎరువుల వినియోగం పాటిస్తూ పంట మార్పిడి చేయాలని సూచించారు. ముఖ్యంగా పప్పు దినుసులను పండించాలని సూచించారు. అలాగే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి కె. శివ ప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేస్తే ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. నత్రజని , బాస్వరం, పోటాష్ ఎరువులను సమతుల్యంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే ఎరువులు నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని దశల వారీగా సరఫరా కొనసాగుతుందని తెలిపారు. ఫర్టిలైజర్ యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ పంటలకు అవసరమైన ఎరువుల మోతుదాలను సులభంగా తెలుసుకునే విదానాన్ని వివరించారు. ప్రకృతి వ్యవసాయ ద్వారా తక్కువ పెట్టుబడితో భూసారాన్ని కాపాడుకుంటూ సాగు చేయవచ్చని ,జీవామృతం ,ఘన జీవామృతం, వంటి పద్దతులను వినియోగించాలని సూచించారు.

విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్, ప్రోఫెసర్ జయశంకర్, తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తు శ్రీదేవి, లతీఫ్, పాషా శాస్త్రవేత్తలు డా. గిరిజాదేవి, డా. జి ప్రతిభా డా. రవిశంకర్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాజీ ఎంపిటీసీ నర్సింహా రెడ్డి ఎసిఏ వైద్య నాథ్ ఎఓ కొండాపూర్ గణేష్, ఎఈఓ రవి తదితరులు ,రైతులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుద్ధ్యం,సేవలపై ప్రత్యేక దృష్టి

వీడియో కాన్ఫరెన్స్‌లో కీలక ఆదేశాలు

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సబ్ డివిజన్ మెజిస్ట్రేట్ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలకు సంబందిత అన్ని శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నుండి సబ్ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు,ఎంపిడిఓలు ,మిషన్ భగీరథ్ హౌసింగ్ విద్యుత్ శాఖల అధికారులు ,మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అన్ని రూట్లలో పరిధి ప్రారంభం ,ముగింపు బోర్డులను స్పష్టంగా కనిపించేలా 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్ వారీగా తాగునీటి సరపరా పరిస్థితిపై ఆర్ డబ్ల్యు స్ ఎస్ఈ రఘువీర్‌ను అడిగి తెలుసుకున్న కలెక్టర్ బల్క్ సప్లై పంపింగ్ సమస్యలు ఇంట్రా ,గ్రైడ్ వివరాలపై సమీక్షించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం సరపరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు 1916టోల్ ఫ్రీ నంబర్‌కు పోన్ చేయాలని సూచించారు. వేసవి కాలంలో విద్యుత్ అంతరాయం లేకుండా పీడర్, వారీగా పర్యవేక్షణ చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. మున్సిపల్ ,గ్రామ పంచాయతీల నిధుల వినియోగంపై అడిట్ నిర్వహించాలని సూచించారు.

ప్రధాన రహదారులు పక్కన చెత్త పేరుకు పోవడం ,ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్న నేపథ్యంలో పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబందిత అదికారులకు సూచించారు. ప్రతి అదికారి వారానికి కనీసం రెండు సార్లు ప్రభుత్వ విద్యాసంస్థలు,వసతి గృహాలను సందర్శించి తనిఖీలు నిర్వహించాలని ,అవసరమైన మరమ్మతులు ,పెయింటింగ్ వంటి పనులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు చొరవ తీసుకుంటే మండల అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ , కలెక్టర్లు మాదురి,పాండు సబ్ కలెక్టర్ ఉమాహారతి, మిషన్ భగీరథ్ ఎస్ఈ రఘువీర్, హౌసింగ్ పీడి చలపతిరావు, విద్యుత్ ,రెవెన్యూ డివిజనల్ అధికారులు ,మున్సిపల్ కమీషనర్లు ఎంపిడిఓలు ,తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సిలో 97శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలంలో ఎస్ఎస్‌సీలో 97శాతం ఉత్తీర్ణత సాధించిందని ఎంఈఓ బుచ్యానాయక్ అన్నారు. మొత్తం 572 విద్యార్థులకు 554 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. శివ్వంపేట పాఠశాలకు చెందిన రేవతి ప్రథమస్థానంలో 557 మార్కులు, గోమారం పాఠశాలకు చెందిన ప్రణీత ద్వితీయ స్థానంలో 551 మార్కులు, కేజీబీవీకి చెందిన ఇంద్రజ తృతీయస్థానంలో 545 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

## నస్కల్ పాఠశాలలో 100% ఉత్తీర్ణత



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి కి 39 మంది విద్యార్థిని, విద్యార్థులు పరిక్షలు రాయగా బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలో 39 మంది విద్యార్థులు వంద శాత్తం పాసయ్యారని పాఠశాల హెచ్ఎం సత్యం రెడ్డి తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత కనబరిచిన నస్కల్ గ్రామ జడ్‌పిహెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇదే విదంగా అన్ని పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి గ్రామానికి తల్లిదండ్రులకు మండలానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాలలో 543 మార్కులతో ప్రథమ స్థానం సాధించిన పిట్ల నిహారిక, 541 మార్కులతో రెండవ స్థానంలో జి శ్రావణి లకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

## 91.8శాతం ఉత్తీర్ణ

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాపన్నపేట మండలం 91.8 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలం లో 11 ఉన్నత పాఠశాలలకు గాను 5 ఉన్నత పాఠశాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత వచ్చింది. మండలంలో 91.8శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి అభినందించారు. లింగాయపల్లిచీకోడ్ పాఠశాల విద్యార్థి కే.హర్షవర్ధన్ రెడ్డి 579 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు. కొడపాక ఉన్నత పాఠశాలకు చెందిన అప్ష 563 మార్కులు సాధించి సెకండ్ టాపర్ గా నిలవగా, లింగాయపల్లిచీకోడ్ పాఠశాలకు చెందిన ఓంకారేశ్వరి 561 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. 91.8 శాతం ఉత్తీర్ణతకు కష్టపడ్డ ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పారిశ్రామిక అనుమతులకు వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కి ప్రాదాన్యత నిస్తూ టీజీఐ పాస్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. కలెక్టర్ మినీ సమావేశ మందిరంలో బుదవారం కలెక్టర్ అద్యక్షతన టీజీఐపాస్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులపై సమగ్రంగా చర్చించారు. ప్రత్యేక్షంగా పరిశ్రమలకు సంబందించిన కోల్ , ఇథనాల్ ముడి పదార్థాల కేటాయింపు పై సమీక్ష నిర్వహించి ఒక కోల్ అప్లికేషన్‌కు అనుమతి మంజూరు చేయడం జరిగింది. అలాగే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ప్రొత్సాహకంగా టీ. ప్రైడ్ కింద 5 సబ్సిడి దరఖాస్తులకు ఆమోదం తెలిపినట్లు అదికారులు తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి పరిశ్రమల స్థాపనకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాదురి పరిశ్రమల శాఖ జిఎం తుల్జా నాయక్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం శివ్వంపేటలో బొట్టు లక్ష్మి నర్సింలు దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌ఛైర్మన్ మాధవ రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బుర్ర మురళీ గౌడ్‌తో కలసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతీఒక్క అర్హుడికి ఇండ్లను మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రంలో మాజీ జడ్పీటీసీలు లక్ష్మి కాంతరావు, కమల పూల్‌సింగ్, రత్నాపూర్ సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్‌లు మంగళపర్తి స్వామి, బయన్నగారి శ్రీనివాస్, వార్డుసభ్యులు ఇసారపు రాజుగౌడ్, వారాల గణేష్, దావూద్, ప్రభులింగంగౌడ్, షేక్‌అలీ, వజ్జ శ్రీనివాస్, మెతుకు మల్లేశ్, ఇసుగారి అరుణ్ తదితరులు ఉన్నారు.

# తప్పుడు రికార్డులను సృష్టించి భూకబ్జాకు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి..

**ప్రజాపక్షం/సిద్దిపేట :** తప్పుడు రికార్డులను సృష్టించి భూకబ్జాకు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గాధగోని చక్రధర్ గౌడ్ అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇటీవల వెలుగులోకి వచ్చిన భూ వివాదంపై బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పిర్యాధు చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దయాదుల మద్య భూ వివాదం నెలకొన్న నేపథ్యంలో అధికారులు అత్యుత్సహం ప్రదర్శించారని పేర్కొన్నారు.భూ వివాదంలో జిల్లా మంత్రి తల దూర్చి కోట్ల విలువ చేసే తమ భూమిని ఆక్రమించే యత్నం చేస్తున్నాడని ఓ వర్గం వారు కోర్టును ఆశ్రయించగా సదరు భూమి విషయంలో అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టి వేస్తు ఉత్తర్వులను జారీ చేసింది.మరో వర్గం వారు తమ వాటను మాత్రమే విక్రమయించినట్లు ప్రెస్ మీట్ పెట్టి మరీ చేబుతున్నారని అన్నారు. కోర్టు తీర్పు ఆధారంగా భూమి విషయంలో ఒక వర్గానికి మేలు జరిగేలా దురుద్దేశ పూర్వకంగా వ్యవహరించిన అధికారులపై శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ ప్రతినిధులు పొన్నం అనుప్ కుమార్,పొన్నం పృధ్వీలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

# మాదక ద్రవ్యాలు,సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

### మహిళల భద్రత-బాలల రక్షణపై విస్తృత అవగాహన

### అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాలలో జిల్లా పోలీసు డిస్ట్రిక్ వెల్ఫేర్ చైల్డ్ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో మహిళలు భద్రత బాలల రక్షణ మాదక ద్రవ్యాల దుర్వినియోగం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్ పాండు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రతకు ప్రాదాన్యతనిస్తూ షీటీమ్స్ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నానమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100,112,1930,1098 జిల్లా షీటీమ్ నంబర్ 8712656772ను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలకు లోను కాకూడదని మోసపోయిన వెంటనే 1930 కు కాల్ చేయడం ,ఎన్‌సిఆర్‌పి పోర్టల్ లో పిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే పోక్సో చట్టం ప్రకారం నిందితులకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగంయువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని పేర్కొంటూ అనుమాన్పద సమాచారాన్ని 1908 ,8712656777 నంబర్లకు తెలియజేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి మహిళల భద్రత బాలల రక్షణ అత్యంత కీలకమని తెలిపారు. యువత మాదక ధ్రవ్యాలకు సైబర్ నేరాలకు దూరంగాఉండాలని ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందిచుకోవాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు మౌనం వీడి సంబందిత అదికారులకు సమాచారం అందిస్తే త్వరిత గతిన పరిష్కారం లబిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అదికారి లలిత కుమారి ,సిడబ్ల్యు సి సభ్యులు వైద్య ఆరోగ్య అధికారులు పోలీసు అదికారులు ,కళాశాల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## మాటలుకాదు-చేతల్లోనే అభివృద్ధి

### రూ.1.60 కోట్ల పనులకు శ్రీకారం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారాలు అందిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం 31వ మరియు 51వ డివిజన్‌లలో రూ.1.60 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, కల్వర్ట్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ముందు పాదయాత్రలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దశల వారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో స్థానికుల నుండి వచ్చిన వినతులను ఆధారంగా చేసుకుని అభివృద్ధి పనులను అమలు చేస్తున్నామని చెప్పారు.ప్రారంభించిన ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, పనుల నాణ్యతపై రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని రామ్ గోపాల్‌పురం గ్రామంలో మాదురి రాజుకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ఎండాకాలం తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులు, విద్యార్థులు ఎండ తీవ్రత వల్ల ఇబ్బందులు పడకుండా ఇలాంటి చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ప్రజా సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన మాదురి రాజుకుమార్ ను అభినందిస్తూ, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన చోట మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని, ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** బహిరందిబ్బ గ్రా మంలో సర్పంచ్ వీరన్న అధ్యక్షతన బుధ వారం వివిధ పంటలలో సమతుల్య ఎరువుల యాజమాన్యం, యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు మండల వ్యవసాయ అధి కారి రాజేష్ అవగాహన కల్పించారు. ఆయ న మాట్లాడుతూ, రైతు గుర్తింపు కార్డు నమో దు ప్రక్రియ, రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలకు అనారులుగా అవు తారని తెలిపారు. రసాయనిక ఎరువుల వా డకంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజు రైతులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం 36 నామినేషన్లు దాఖలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికల కోసం బుధవారం చివరి రోజు సాయంత్రం 5 వరకు 36 నామినేషన్ పత్రాలు దాఖలు అయినట్లు ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 36 నామినేషన్లు రాగా ఇందులో మైనార్టీ వర్గానికి చెందిన వారి నుంచి 17 దరఖాస్తులు, మహిళల నుంచి 7, పురుషుల నుంచి 10, ప్రత్యేక పరిజ్ఞానం, అనుభవం కలిగి ఉన్న అభ్యర్థుల కొరకు 19 దరఖాస్తులు రాగా అందులో మహిళలు 8, పురుషులు 11 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బచ్చన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. సదస్సులో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ది పొందుతున్న కుటుంబాలకు ఇంటి నిర్మాణం, ప్రభుత్వ మార్గదర్శకాలు, అవసరమైన పత్రాలు, నిధుల వినియోగం వంటి అంశాలపై వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా వినియోగించుకుని నిర్ణీత గడువులో ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ నర్సింగరావు మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, హౌసింగ్ శాఖ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకునేందుకే కళ్యాణ లక్ష్మీ

ప్రజాపక్షం/బెజ్జంకి : ఆడపిల్లల పెళ్ళిళ్లు భారమవుతున్న తరుణంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా అందించే సహాయం నిరుపేద తల్లిదండ్రులకు ఆర్థిక పరంగా ఉపయోగపడుతుందని మానకొండూర్ ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 60 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. అనంతరం వాటరు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద కుటుంబాలు సద్వి టనియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణ, తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపిడివో ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,నాయకులు బైర సంతోష్, అక్కరవేణి పోచయ్య, ప్రభాకర్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 83 శాతం ఉత్తీర్ణత

ప్రజాపక్షం/నర్సాపూర్ : నర్సాపూర్ మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు 83 ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి తారా సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ మండల పరిధిలో మొత్తం 19 ఉన్నత పాఠశాల ఉన్నాయని, తెలిపారు. అయితే పదవ తరగతి పరీక్షలకు 935 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారన్నారు. బుధవారం వెలువడిన పరీక్ష ఫలితాలలో 935 మంది విద్యార్థులకు గాను 780 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. కేవలం 155 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేరని ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నర్సాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటి 83 ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

## రైతులపై వేసే దాడ్వాయి హమాలి చార్జీలను ప్రభుత్వమే భరించాలి

ప్రజాపక్షం/వరంగల్ : రైతుల పంటలను మార్కెట్‌లో అమ్ముకునే క్రమంలో వేసే దాడ్వాయి హమాలి ఇతర చార్జీలను మార్కెట్ బడ్జెట్ నుంచే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతుల మొక్కజొన్నల కొనుగోలులో జాప్యాన్ని నివారించాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం స్థానిక ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశంను కలిసి మార్కెట్ సమస్యలపై మెమోరాండం అందించారు. ఈ సందర్భంగాఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతుల పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండించిన పంటలకు కనీస మద్దతు ధర రాక ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని కాపాడుకొనుటకు అన్ని వర్గాల ప్రజానీకం చేయూతనివ్వాలని రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పంటల ఉత్పత్తి ఖర్చులను తగ్గించాలని, మద్దతు ధర చట్టం చేయాలని, మార్కెట్ దోపిడిని అరికట్టాలని పోరాడాలన్నారు. ఈ క్రమంలో రైతులు పండించిన సరుకులను మార్కెట్లో అమ్ముకునే సందర్భంలో హమాలి దాడువాయి ఇతర చార్జీలను మార్కెట్ బడ్జెట్ నుంచి భరించి చేదోడు వాదోడుగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుత సీజన్‌లో పండించిన రైతుల మొక్కజొన్నలను కుంటి సాకులతో జాప్యం చేయకుండా బేషరతుగా గోనె సంచులను పరదాలను ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాలను కల్పించి తక్షణమే కొనుగోలు చేసి మొక్కజొన్న రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఎర్లీ లెర్నింగ్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే




ప్రజాపక్షం/ఖిల్లా వరంగల్ : గ్రేటర్ వరంగల్ నగరంలోని దేశాయిపేట బ్యాంక్ కాలనీలో గల గణపతి ఎర్లీ లెర్నింగ్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు రంగురంగుల దుస్తుల్లో ఎంతో ముచ్చటగా కనిపిస్తూ ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్కూల్‌లో చిన్న పిల్లలకు ఆటల ద్వారా విద్య బోధించడంతో పాటు అక్షరాలు, సంఖ్యలో, మంచి అలవాట్లను నేర్పిస్తూ పిల్లలలో సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అలాగే పిల్లల సంరక్షణ పరిశుభ్రత విషయంలో కూడా స్కూల్ యజమాన్యం ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ అనూష తెలిపారు. అలాగే పిల్లలను ప్రేమతో, అప్యాయంగా చూసుకుంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాస్ టీచర్లు భావన, శ్రావణి, ఆసియా, నవ్య, ఇతర సిబ్బంది కూడా పిల్లలను ఎంతో ఓపికగా చూసుకుంటు విద్యను బోధిస్తున్నారు. స్కూల్‌లో అన్ని పండగలను ఆనందంగా జరుపుకుంటూ, పిల్లల కోసం వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని యాజమాన్యం వెల్లడించారు. తమ పిల్లలను ఈ స్కూల్‌లో చేర్పించిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, నిశ్చింతగా తమ పనులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : ఇటీవల మార్చి 2026లో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటడం జరిగిందని తిమ్మంపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల హెచ్ఎం తెలిపారు. మొత్తం 30 మంది విద్యార్థులకు గాను 30 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. పాఠశాలలో మొదటి ర్యాంకు 554 మార్కులతో మండల సృజన, ద్వితీయ, తృతీయ ర్యాంకులలో వరుసగా హరిప్రసాద్ 549, మండ శ్రీశాంత్ 532 మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు. వారిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

**మోడల్ స్కూల్ ప్రతిభ...**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా. కె శ్రీకాంత్ తెలిపారు. మొత్తం 80 మంది పరీక్షలు రాయగా 80 మంది ఉత్తీర్ణులతయ్యారన్నారు. వీరిలో కాసర్ల రితిక 551 మార్కులతో సత్తాచాటిందన్నారు. శివాని 543, వర్షిత 538 మార్కులు సాధించారన్నారు. వీరిని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

**తమ్మడపల్లి విద్యార్థులు హవా...**మండలంలోని తమ్మడపలి జి ఉన్నత పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 16 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైనట్లు పాఠశాల హెచ్ఎం సీతారామయ్య తెలిపారు. 8 మందికి పైగా విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. వీరిలో గాదె శ్రీజ 564 మార్కులు, దీక్ష 552 మార్కులు, అరవింద్ శర్మ 537 మార్కులు సాధించారన్నారు. వీరిని ఉపాధ్యాయ బృందం అభినందించారు. అదేవిధంగా కూనూర్ ఉన్నత పాఠశాలలో 564 మార్కులతో శ్రావ్య, పూజ 559 మార్కులు సాధించి విజయకేతనం ఎగరేసినట్లు హెచ్ఎం తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. జెడ్పీహెచ్ఎస్ హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం తెలిపారు. ఇంతల విక్రమ్‌కు 520 మార్కులు, అక్షితకు 514 మార్కులు సాధించారన్నారు. వీరిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

## పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి

సిఐ జాన్ రెడ్డి




ప్రజాపక్షం/నర్సాపూర్: పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి అన్నారు బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో బాలల సంరక్షణ కమిటీపై గ్రామ సర్పంచ్ స్రవంతి కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ జాన్ రెడ్డి హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాల లోపు వయసు ఉన్న బాల, బాలికల కోసం విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ పనిచేస్తుందని సూచించారు. ఈ కమిటీ సభ్యులందరూ పిల్లల అభివృద్ధి కోసం పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలకు జీవించే హక్కు, చదువుకునే హక్కు, అభివృద్ధి చెందే హక్కు గురించి క్లుప్తంగా వివరించారు. గ్రామంలో బాల్యవివాలను అరికట్టే విధంగా కమిటీ సభ్యులు కృషి చేయాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముజంహుస్సేన్, ఎస్సై రంజిత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ స్రవంతి కరుణాకర్, ఉప సర్పంచ్ కిష్టయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివకుమారి, పంచాయతీ సెక్రెటరీ మల్లేశం, అంగన్వాడీ టీచర్ రాణి, ఆశ వర్కర్ వెంకటలక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం, మొక్కల కొనుగోళ్లపై కలెక్టర్‌తో కడియం సమీక్ష

ప్రజాపక్షం/జనగామ : వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌తో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సమావేశం అయ్యారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా చూడాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా వెంటనే సంబంధిత అధికారులకు ఆదేవాలు ఇవ్వాలన్నారు. మే 7న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి విద్యుత్ అధికారులతో సమీక్షించి అన్ని ఏర్పాట్లు చేసే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో వేలేరు మండలం పీసరలో 132/33 కెవి సబ్ స్టేషన్, చిల్పూర్ మండలం కొండాపూర్, జఫర్‌గడ్ మండలం సాగరం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామాల్లో 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సం, జఫర్‌గడ్‌లో 132/33 కెవి సబ్ స్టేషన్, చిల్పూర్ మండలం పల్లగుట్ట, లింగంపల్లిలో 33/11 కెవి సబ్ స్టేషన్‌ను ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారన్నారు. ఈ పర్యటనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగుచరలు తీసుకోవాలన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రాలు పెంచాలి



ప్రజాపక్షం/నర్సంపేట : మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాల పెంచి వెంటనే కొనుగోలు చేపట్టాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కోమాండ్ల గోపాల్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని రామవరంలో గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారం తో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం లో 42 కొనుగోల్ కేంద్రాల ను ఏర్పాటు చేసి రైతులకు మక్కల కొనుగోలు లో ఇబ్బంది లేకుండ చూసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం మొత్తంలో కేవలం 6 కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని, వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, క్లస్టర్ ఇంచార్జి లు కోదారి రవి, మోటూరి రవి, గద్దం కొమురయ్య, బండారి రమేష్, వల్లాల కర్ణాకర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు అల్లి రవి, రావవరం గ్రామ పార్టీ అధ్యక్షులు జినుకల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.
29రాయపర్తి04పిఃఫొటో ఉంది

## కాట్రపల్లిలో పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారం

ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిబంధనలు పాటించకుండా, రికార్డులు నమోదు చేయకుండా మోటార్లను గోప్యంగా విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ వివరాల ప్రకారం, పంచాయతీకి చెందిన సబ్ మెర్సిబుల్ మోటార్లు సుమారు రూ.97వేల విలువైనవి అనుమానాస్పద పరిస్థితుల్లో విక్రయించబడినట్లు తెలిసింది. ఈ లావాదేవీలకు సంబంధించిన ఎలాంటి అధికారిక రికార్డులు లేకపోవడం గమనార్హంగా మారింది. ఈ ఘటనపై వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి కూడా లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం వలన గ్రామ నిధులకు నష్టం కలిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. పూర్తి స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండ్లపల్లి మధు, వార్డు సభ్యులు చిట్యాల వెంకన్న, ఎండి నాసర్, ఎలేంద్ర వెంకన్న, గుమ్మడి రాజు, మాజీ వార్డు సభ్యులు కత్తి నరేష్, చెన్నబోయిన నాగయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఫలితాలు సాధించిన దేవగిరిపట్నం మైనార్టీ గురుకుల పాఠశాల

**ప్రజాపక్షం/ములుగు :** ములుగు మండలంలోని దేవగిరి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో వందశాలం ఉత్తీర్ణులైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. పాఠశాలలో 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 37 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఎం సాత్విక 566, కె నిఖిత శ్రీ 554, ఎండి నిషా బేగం 553, వి హాసిని 552, ఎం తేజశ్రీ 550, ఎండి నిషా బేగం 553, వి హాసిని 552, ఎం తేజశ్రీ 550, కె అస్మిత 550, టి సాయి ప్రియ 546 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీలత ఉపాధ్యాయులను అభినందించారు.

## చల్వాయి జడ్‌పీహెచ్ఎస్ లో వరుసగా వందశాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**జడ్‌పీహెచ్ఎస్ చల్వాయి పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో మరోసారి అద్భుత ఫలితాలతో విద్యారంగంలో ప్రత్యేకతను చాటుకుండి పదోతరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 24 మంది విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు వరుసగా వంద శాతం ఫలితాలను నమోదు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల సత్తా ఏమిటో ల స్థాయిలో తొలి స్థానం సాధించి చల్వాయి పాఠశాలకు గర్వకారణం నిలిచింది కే రామ్ చరణ్ 525 మార్కులతో ద్వితీయ స్థానం డి సాహితీ 516 మార్కులతో తృతీయ స్థానం ఎ సంతోష్ 514 మార్కులతో నాల్గవ స్థానం సాధించి పాఠశాల విజయ పతాకాన్ని మరింత ఎగురవేశారు అంతేకాకుండా 500కు పైగా మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులు పాఠశాల ప్రతిభను పధానోపాధ్యాయులు శ్రీ కాటం మల్లారెడ్డి విద్యార్థులు ఉపాధ్యయ అభినందించారు మండలంలో ప్రథమ స్థానం సాధించిన వీసం పూజను ప్రత్యేకంగా సన్మానించారు ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సోలిపురం చంద్రారెడ్డి రమాదేవి శ్రీనివాసరావు చాపబాబు సమ్మయ్య అవంతిక వెంకటేష్ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

## మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను మేడే స్ఫూర్తితో రద్దు చేయాలని ఏఐటీయూసీ మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో మేడే వేడుకల సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ భారత దేశంలో ఏఐటీయూసీతోనే ఎర్ర పోరాటం జరిగిందన్నారు. మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం కార్మికులు పోరాటం సాగించి తమ హక్కులను సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగళపల్లి దయాకర్, చంద్రయ్య, మల్లయ యాకయ్య, మంగళపల్లి అనిల్, బిక్షపతి, సురేశ్, దాసు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్లపై అడ్మిషన్ టార్గెట్ల వేధింపులు తక్షణమే ఆపాలి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రైవేట్ టీచర్లపై అడ్మిషన్ టార్గెట్ల వేధింపులు తక్షణమే ఆపాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషాబోయిన సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బోధనకు బదులుగా అడ్మిషన్లు తెచ్చే పనిలో నెట్టడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన సంఘటనల ప్రకారం, ప్రైవేట్ టీచర్లకు అడ్మిషన్ టార్గెట్లు విధించి, అవి పూర్తి చేయకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని, జీతాలు తగ్గిస్తామని యాజమాన్యాలు బెదిరిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమేనని, కానీ వారిపై ఇలాంటి వాణిజ్య ఒత్తిళ్లు తెచ్చి, బోధనేతర పనులపై దృష్టి మళ్లించడం విద్యా వ్యవస్థను దెబ్బతీస్తోందని,ఈ విధమైన ఒత్తిళ్లు ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించడమే కాకుండా, వారి వృత్తి గౌరవాన్ని కూడా దెబ్బతీస్తున్నాయన్నారు.అడ్మిషన్ల కోసం టీచర్లను మార్కెటింగ్ ప్రతినిధులుగా ఉపయోగించడం పూర్తిగా అనైతికం అని, విద్యాసంస్థలు లాభాపేక్షతో కాకుండా, విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా పని చేయాలని కోరారు. ఉపాధ్యాయులపై ఇలాంటి ఒత్తిళ్లు కొనసాగితే, విద్యా నాణ్యత మరింత దిగజారే ప్రమాదం ఉందన్నారు.ఈ నేపథ్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వెంటనే ఈ వేధింపులను నిలిపివేయాలని,ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ఈ విషయాన్ని అత్యంత వేగంగా స్పందించి, ప్రైవేట్ టీచర్ల హక్కులను కాపాడే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులపై అన్యాయమైన టార్గెట్లను నిషేధిస్తూ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, కనీస వేతన పిఎఫ్ వంటి హామీ, సముచిత పని పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఉందని,విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడటం, వారికి అనుకూల వాతావరణం కల్పించడం ద్వారానే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## దోపిడీ ఉన్నంత కాలం శ్రీశ్రీ కవిత్వం సజీవంగా ఉంటుంది




**ప్రజాపక్షం/హనుమకొండ :** దోపిడీ ఉన్నంత కాలం శ్రీశ్రీ కవిత్వం సజీవంగాఉంటుందని ప్రొఫెసర్ బన్నఐలయ్య అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయములో ఉమ్మడి వరంగల్ జిల్లా అరసం అధ్యక్షులు బూర బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ కవిత్వమంతా ప్రజల కష్టాలు బాధలతో ముడిపడిందని, చిన్న చిన్న పదాలతో గొప్పనైన అర్దాలువచ్చేట్లుగా అయన కవిత్వం ఉంటుందని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ బన్న ఐలయ్యమాట్లాడుతూ ధనికులు, పేదలు ఉన్నంత కాలం, వర్గాలు ఉన్నంతకాలం, దోపిడీ ఉన్నంత కాలం శ్రీశ్రీ కవిత్వం సజీవంగా ఉంటుందని, సాంప్రదాయిక ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి ఆధునిక అభ్యుదయ స్వేచ్ఛ కవిత్వానికి వెలుగునిచ్చిన మహాకవి శ్రీశ్రీ నే అని, సమాజాన్ని ప్రతిబింబించే కవిత్వం కావాలిప్పుడని అన్నారు. అరసం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరాస్వామి మాట్లాడుతూ శ్రీశ్రీ భావ కవిత్వం నుండి అభ్యుదయకవిత్వంలోకి గొప్పగా ప్రయాణించి ఈ శతాబ్దపు గొప్ప కవిగా నిలిచారన్నారు. కార్యక్రమ నిర్వాహకులుఅరసం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ మాట్లాడుతూ శ్రమజీవులు సమాజానికి వెన్నముకగా, సంపదసృష్టికర్తలు శ్రమజీవులేనని శ్రీశ్రీ కవిత్వంలో ఉంటుందని శ్రమైకజీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదనే విషయాన్ని శ్రీశ్రీ కవిత్వంలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమములో అరసంఉపాధ్యక్షులు నిది, ఎస్. రామబ్రహ్మం, రమేష్ ప్రసంగించారు. కవిసమ్మేళనంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రఫీ, తోకల రాజేశం, జనగానియుగంధర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోనే జనగాని యుగంధర్ రచించిన ఇదేమియుద్ధం , తోకల రాజేశం రచించిన మట్టి విజయం కవిత్వపుస్తకాలను ప్రొఫెసర్ బన్న ఐలయ్య ఆవిష్కరించారు.

## నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి




**ప్రజాపక్షం/హనుమకొండ :** మే 3న నిర్వహించనున్న నీట్ పరీక్షను ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమన్వయ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లతో ఆయన ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మే 3 (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నీట్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దివ్యాంగ అభ్యర్థులకు సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష సమయం కల్పించనున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 8 పరీక్షా కేంద్రాల్లో 4,320 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. వరంగల్ ఎన్ఐటీలో రెండు కేంద్రాలు ఉండగా, సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోఎడ్యుకేషన్), కాకతీయ డిగ్రీ కళాశాల, యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, లాల్ బహదూర్ కళాశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు.పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే ప్రవేశం కల్పించబడుతుందని, 1:30 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. ఆలస్యంగా వచ్చే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని తెలిపారు. అందువల్ల అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష సమయంలో భద్రతా పరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 అమలు చేయాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండేలా చూడాలని, ప్రశ్నాపత్రాల రవాణా, జవాబు పత్రాల భద్రతకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.పరీక్ష సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచిస్తూ, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాల్సిందిగా ఆదేశించారు. అలాగే తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో నీట్ జిల్లా కోఆర్డినేటర్ భిక్షపతి, ఏసీపీ నరసింహారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, విద్యాశాఖ అధికారులు, ఆర్టీసీ, పోస్టల్, విద్యుత్ శాఖల ప్రతినిధులు మరియు పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లతో పాటు ఒక కానిస్టేబుల్ సస్పెండ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.పోలీస్ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ, డబ్బు ఇవ్వని వారి ఇంటి పై దాడికి పాల్పడినందుకు గాను ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యం. యాదగిరి సస్పెండ్ కాగా, హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో మద్యం సేవించి నైట్ ఇన్‌చార్జి విధులు నిర్వహించినందుకు హెడ్ కానిస్టేబుల్ టి. రాములు సస్పెండ్ అయ్యారు. అలాగే స్టేషన్ అధికారి ఇచ్చిన ఆదేశాలను అతిక్రమిస్తున్నందుకు గాను చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు చెందిన ఓ రమేష్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు

## ప్రముఖ విద్యావేత్త గౌరు తిరుపతి రెడ్డికి “ఎస్ఆర్ఎఫ్ విశిష్ట పురస్కార్” పురస్కారం




**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రముఖ విద్యావేత్త, ఏకశిల గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డికి ప్రతిష్టాత్మకమైన “ఎస్ఆర్ఎఫ్ విశిష్ట పురస్కార్” ప్రదానం చేశారు. బుధవారం హైదరాబాద్ శిల్ప కళ వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యానాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. విద్యాభివృద్ధి, నాణ్యమైన బోధన, ఆధునిక సదుపాయాల కల్పన, విలువల ఆధారిత విద్య అందించడంలో ఆయన చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు అందజేశారు. డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో విద్యాసంస్థలు రాష్ట్రవ్యాప్తంగా మంచి ఫలితాలు సాధిస్తూ, విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చుతున్నాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడంలో ఆయన సేవలు ప్రశంసనీయమని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.“విద్యా సేవకు లభించిన ఈ గౌరవం మరెన్నో సేవలకు ప్రేరణ” అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ, కొండా సురేఖ, ఎస్ఆర్ఎఫ్ ఫౌండర్ తుమ్మ అమరేశ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే రాష్ట్రంలో 10వ తరగతి ఫలితాల్లో

### ప్రథమ స్థానంలో ములుగు జిల్లా

**ప్రజాపక్షం/ములుగు :** బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేయడం సంతోషకరమైన విషయమని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్దార్థ రెడ్డి అన్నారు. ఈ విజయానికి కారణమైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి సరైన మార్గ నిర్దేశం చేస్తూ ఉత్త ఫలితాలు సాధన కోసం కృషి చేసినటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు, ఎసిజిఈ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, డిఎస్ఓ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం పదవ తరగతి విద్యార్థుల ఫలితాలు, గ్రేడ్లపై అదేవిధంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా సమీక్షలు నిర్వహించి ప్రోత్సహించినటువంటి గత కలెక్టర్ దివాకర టిఎస్‌కు, పలుసార్లు సూచనలు చేస్తూ మార్గదర్శనం చేసిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో మొత్తం 3287 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 3264 మంది ఉత్తీర్ణత సాధించి 99.30 శాతంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేయడం సంతోషకరమైన విషయమని, రానున్న రోజులలో కూడా ఇదే ఫలితాలు పునరావృతం అయ్యేలా ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశిస్తున్నామని డిఈఓ తెలిపారు. జిల్లాలో ఏటూరునాగారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏటూరునాగారం విద్యార్థిని కె కృష్ణ 589 మార్కులతో జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు.

## విజయ దుందుభి మోగించిన మాంటిసోరి హై స్కూల్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలలో భూపాలపల్లి మాంటిస్సోరి హై స్కూల్ మరొక సారి విజయ దుందుభి మోగించింది. మాంటిస్సోరి పాఠశాల నుండి 138 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 138 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఎస్ తమన్ 583 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా,ఎ సూర్య దీప్ 582 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.బి రఘురామ్, బి.శాన్వి రెడ్డిలు 578 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. పరీక్షలలో వంద శాతం ఫలితాలతో ఉత్తమ గణాంకాలను నమోదు చేసిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ జోస్ నెడుంతుండం అభినందిస్తూ, భవిష్యత్తులో ఇదే స్ఫూర్తి తో ముందుకుసాగి మరెన్నో విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. మాంటిస్సోరి పాఠశాల ప్రెసిడెంట్ గండ్ర సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ సీన్ జోస్, డైరెక్టర్స్ నూకల శ్రీనివాసరావు, రాజిరెడ్డి లు ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం పరీక్ష లలో ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులకు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయుల ప్రేరణతో మంచి ఫలితాలు సాధించాం

### 3483 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు : డిఇఒ రాజేందర్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఉపాధ్యాయుల ప్రేరణతో విద్యార్థులు జిల్లాలో పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. పదో తరగతి పరీక్షల ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలను మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించడం జరిగిందని,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలలో 122 పాఠశాలల నుండి 3544 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 3483 మంది ఉత్తీర్ణత సాధించగా 98.36 శాతంతో రాష్ట్రస్థాయిలో జయశంకర్ భూపాలపల్లికి 11 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. గత ఏడాది 93.5 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో 22వ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ మాట్లాడుతూ, పఠనంలో మనసును పెట్టడం కష్టపడి చదవడం, లక్ష్యాల పట్ల పట్టుదలతో ఉండడం విద్యార్థులకు అత్యంత ముఖ్యమైనవని పేర్కొన్నారు. పరీక్షల ముందు వారికి తెలియజేస్తూ ప్రతి విద్యార్థికి చదువు విజయం సాధించు అని ప్రేరణను అందించి వారి ద్వారా మంచి ఫలితాలను రాబట్టగలిగామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎన్నో ఆశలతో బంగారు భవిష్యత్ అందించాలని ఆశిస్తారు ,వారి కలలు నిజం కావాలంటే వాటికోసం కష్టపడాల్సిందే అని ప్రతి విద్యార్థికి తెలియజేస్తూ పదవ తరగతి పరీక్షల కొరకు ప్రత్యేక తరగతులు విషయ నిపుణులచే నిర్వహిస్తూ , ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా అర్థమయ్యే రీతిలో తిరిగి బోధించే విధంగా, ప్రధానోపాధ్యాయులు అందరూ ప్రత్యేక శ్రద్ధ చూపే విధంగా, మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులు విజయం సాధించేందుకు అందరూ కృషి చేశారని అన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలుచేస్తుంది





### గూడూరు మండలంలో పలు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళినాయక్

**ప్రజాపక్షం/గూడూరు :** రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని ఎలాంటి ఆందోళన అవసరం లేదని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ భరోసా ఇచ్చారు. బుధవారం మహబూబాబద్ జిల్లా గూడూరు మండలం మండలంలోని మచ్చర్ల గ్రామంలో గిరిజన సహకార సంస్థ వారి ధాన్యం కోనుగోలు గూడూరు మండలకేంద్రంలోని వసుంధర ఐకెపి వారి ధాన్యం కోనుగోలు అయోధ్యపురం స్వర్ణ భారతి ఐకెపి వరి కొనుగోలు బొల్లేపల్లి తీగలవేణి గ్రామంలో డిసిసి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.రైతులు మధ్యవర్తుల చేత మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా ధాన్యం విక్రయించాలని సూచించారు.ప్రతి రైతు పండించిన ధాన్యం ఒక్క గింజ కూడా వృథాకాకుండా కొనుగోలు చేయడం ప్రభుత్వ భాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఇక త్వరలోనే రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.విత్తనాల నుంచి పంటల కొనుగోలు వరకు రైతులను పూర్తి సహకారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు గతంలో 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత అధికాంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక రైతులు ఎంతో సంతోషగా ఉన్నారని అన్నారు. రైతులు పండించిన సన్న వడ్లకే బోనస్ పాటు దొడ్డు వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.రైతులెవరు ఆందోళన పడవద్దని ధాన్యాన్ని 17 శాతం మర్చరియేషన్స్ పూర్తియిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే తప్పకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచార్చరు.రైతులు గన్ని సంచుల కోసం కొనుగోలు కేంద్రాలకు పోవడం ద్వారా కొంత మంది నాయకలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని యూట్యూబ్ ఛానల్ తప్పుడు సమాచారంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని కొనుగోలు దాని విషయంలో రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించబడుతుందని తూకం చెల్లింపుల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు పర్యవేక్షిస్తారని చేప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.మండలంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా పరిసర మండల రైతులకు ఎంతో ఉపశమనం కటుగుతుందని రవాణా ఖర్చులు తగ్గి సమయానికి చెల్లింపేలు అందుతాయని స్థానికులు తెలిపారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధాకారి అబ్దుల్ మాలిక్ ఎంపిడివో సత్యనారాయణ తదితరలు పాల్గోన్నారు

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర 500 బోనస్

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రైతులు పండించిన వడ్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరతో పాటు సన్నబడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి, గణపురం మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాలలో పి.ఎ.సి.ఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుమాట్లాడుతూ, రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/ రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు,వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు, బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు



తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, దేశంలో సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్న ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎస్ఓ, డిఎం, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ సాధించిన సింగరేణి హైస్కూలు విద్యార్థులు

### అభినందించిన జిఎం రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సింగరేణి ఉన్నత పాఠశాల జయశంకర్ భూపాలపల్లి వరుసగా మూడవ సారి 100 శాతం ఫలితాలతో హాట్రిగ్ సాధించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సింగరేణి ఉన్నత పాఠశాల భూపాలపల్లి 2023, 2425, 2526 మూడు సంవత్సరాలు వరుసగా 100 ఫలితాలు సాధించినందుకు సింగరేణి యాజమాన్యం హర్షాతిరేకలు తెలియజేశారు. ప్రథమ స్థానంలో కే మధుప్రియ 528, ద్వితీయ స్థానంలో వి లక్ష్మి శివాని 519, తృతీయ స్థానంలో బి అక్షిత 417, నిలిచారు. మిగతా విద్యార్థులు కూడా 500 మార్కులకు దగ్గర తెచ్చుకోవడం అనేది అభినందనీయం 100 ఫలితాలు సాధించినందుకు పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని సింగరేణి జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ కె మారుతి పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఝాన్సీ రాణి, సింగరేణి ఎడ్యుకేషనల్ జి ఎం వెంకటాచారి శుభాకాంక్షలు తెలిపారు.



## మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

### ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమ బిక్షపతి

**ప్రజాపక్షం/తొర్రూరు :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను మేడే స్ఫూర్తితో రద్దు చేయాలని ఎఐటియుసి మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో మేడే వేడుకల సందర్భంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ భారత దేశంలో ఎఐటియుసితోనే ఎర్ర పోరాటం జరిగిందన్నారు. 141 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర కలిగినది ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. కార్మిక చట్టాలను బలహీనపర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం కార్మికులు పోరాటం సాగించి తమ హక్కులను సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్దంగా ఉండాలన్నారు. మంగళపల్లి దయాకర్, చంద్రయ్య, మల్లయ యాకయ్య, మహేందర్, ఐత శ్రీరాములు, యాసారపు కృష్ణ, బోడ సోమయ్య, మంగళపల్లి అనిల్, బిక్షపతి, సురేశ్, దాసు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాల్లో శ్రీనలంద విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని బీరప్ప నగర్‌లో శ్రీనలంద పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ 2025 2026 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి ఫలితాల్లో బుధవారం వెలువడిన ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో ఇ.అఖిల 576 మార్కులు సాధించి తొర్రూరు పట్టణంలో ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. మొత్తం 31 మంది విద్యార్థులకు గాను 25మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి వంద శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్ ఏసీ శివ కోటేశ్వర్‌రావు, అకాడమిక్ డీన్ యాకన్న, సి ఇన్‌చార్జ్ శ్రీనివాస్, పదవ తరగతి ఇన్‌చార్జ్ రాము, ప్రైమరీ కో ఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్‌చార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషితోనే ఫామాయిల్ ఫ్యాక్టరీ మంజూరు

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని హరిపిరాల గ్రామ శివారులో ఫామాయిల్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషితోనే మంజూరు అయిందని బీఆర్ఎస్ నాయకులు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్‌రావు నాడు రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలోనే రైతులు అధిక లాభాలు పొందేందుకు తొర్రూరు ప్రాంతానికి ఫామాయిల్ ఫ్యాక్టరీ మంజూరు చేయించాడని గుర్తు చేశారు. ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం హరిపిరాల, గోపాలగిరి శివారు దళిత, గిరిజన, బీసీ రైతుల నుండి తొంబై ఎకరాలు సేకరించారని అన్నారు. రూ.250కోట్లు ఫామాయిల్ ఫ్యాక్టరీకి మంజూరు చేయించారని గుర్తు చేశారు. దాంతో పాటు రూ.1.50కోట్లు పంచాయతీ రాజ్ నిధులతో హరిపిరాల శివారు కోటిలింగాల గుడి నుండి చెర్లపాలెం వరకు బీటీ రోడ్డు, నర్సరీలో ఐదు బ్లాక్‌లకు సీసీ రోడ్డును మాజీ మంత్రి దయాకర్‌రావు వేయించారని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.